అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపన

మొక్కలు నాటుతున్న డిప్యూటీ సీఎం భట్టి

ముదిగొండ, జూలై 7: మండలంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదివారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వల్లాపురం, గంధసిరి, వల్లభిలోని పలు రహదారులకు అనుసందానంగా ఉన్న రోడ్డు విస్తరణ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శిలాపలకాన్ని ఆయన ఆవిష్కరించారు. వల్లాపురం వనమహోత్సవంలో మొక్కలు నాటారు. భట్టి మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. త్వరలోనే విధివిధానాలు ప్రకటించి వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రఘోత్తమరెడ్డి సేవలు ఎనలేనివి

రఘోత్తమరెడ్డి దంపతులను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

రఘునాథపాలెం, జూలై 7: విద్యుత్ శాఖలో అడిషనల్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా చల్లా రఘోత్తమరెడ్డి చేసిన సేవలు ఎనలేనివి అని తెలంగాణ పవర్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ నార్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరం ఖానాపురంలోని తెలంగాణ పవర్ డిప్లమా ఇంజినీర్స్ అసోసియేషన్ కార్యాలయంలో రఘోత్తమరెడ్డి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా సన్మానించారు. ఉద్యోగిగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి సుధాకర్‌రెడ్డి, టీపీడీఈఏ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లిఖార్జున్, శ్రీధర్‌రెడ్డి, కొత్తగూడెం సర్కిల్ సెక్రటరీ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

పోటీల్లో విజేతగా నిలిచిన హైదరాబాద్ జట్టు

ఖమ్మం సిటీ, జూలై 7: రెండు రోజులుగా నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆదివారం ముగిశాయి. టీం ఛాంపియన్ షిప్ పురుషుల విభాగంలో హైదరాబాద్ మొదటి స్థానం, రంగారెడ్డి, ఖమ్మం జట్లు రన్నర్స్‌గా నిలిచాయి. మహిళల టీం ఛాంపియన్‌షిప్ విభాగంలో ఖమ్మం మొదటి స్థానం, హైదరాబాద్ ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి 150 మంది హాజరవ్వగా పోటీలు ఎంతో రసవత్తరంగా జరిగాయి. విజేతలకు ప్రముఖ వ్యాపార వేత్తలు రాపర్తి రాజా, విజయబాబు, పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ స్టేట్ సెక్రెటరీ జోసఫ్, ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్, చైర్మన్ బుచ్చిదాస్, ఖమ్మం జిల్లా పవర్ లిఫ్టింగ్ సెక్రెటరీ మనోజ్‌కుమార్, క్లాసిక్ జిమ్ ప్రొప్రయిటర్ నగిన చౌదరి బహుమతులు అందజేశారు.

గ్రూప్-1 మెయిన్ పరీక్షకు ఆరుగురు ఎంపిక

ఎర్రుపాలెం, జూలై 7 : మండల పరిధిలోని బనిగండ్లపాడు శిఖా గ్రంథాలయంలో పోటీపరీక్షలకు చదువుతున్న విద్యార్థుల్లో టీజీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్ పరీక్షకు ఆరుగురు అర్హత సాధించారు. అర్హత సాధించిన పీట్ల పవన్‌కళ్యాణ్, పీ.పవన్‌కుమార్, పీ.కోటేశ్వరరావు, ఎస్.రామచంద్రరెడ్డి, కే.నరసింహారావు, ఎ.వెంకటేశ్వరరెడ్డిలను గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు తదితరులు అభినందించారు.

ప్రతిఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మధిర రూరల్, జూలై 7 : ప్రతిఒక్క రూ సేవా దృక్పథాన్ని అలవర్చుకుని ఎదుటి వారికి సాయం చేయాలని సీనియర్ సిటిజన్ రెవరెండ్ ఎన్.బాబురావు సూచించారు. పట్టణంలోని ఆజాద్ రోడ్డులో ప్రముఖ సామాజిక సేవకుడు లంకా కొండయ్య బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ ఉచిత పాత దుస్తుల కేంద్రానికి బాబురావు దుస్తులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడారు. కార్యక్రమంలో లంకా సేవా పౌండేషన్ వలంటీర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి పశువులకు టీకాల పంపిణీ

ఖమ్మం రూరల్, జూలై 7 : మండలంలోని పశువులకు సోమవారం నుంచి నాలుగురోజుల పాటు ఉచిత టీకాలను పంపిణీ చేయనున్నట్లు మండల పశువైద్యుడు డాక్టర్ అనంతుల హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం గుదిమళ్ల, మంగళవారం వెంకటగిరి, బుధవారం ముత్తగూడెం, గురువారం చింతపల్లిలో క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో పశువులకు ముద్ద చర్మవ్యాధి(ఎస్ఎల్‌డీ) నివారణకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఉదయం 7గంటల వరకు తమ సిబ్బంది గ్రామాలకు చేరుకుంటారన్నారు. పశుయజమానులు, రైతులు ఈ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని హరీశ్ సూచించారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that **Smt. TEJAVATH SEVRI** W/o. Sukya, Aged : 59Years, **OCC:** House wife, **R/o.** H.No.5-47, Salebanjara Village, Konijerla Mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 384 Sq.feet & AC sheet roofed house along room in a plinth area of 215 Sq.feet bearing H.No.5-47 with Assessment No. 447 in the house site to an extent of 207.41 Sq.yards of 173.41 Sq.Meters. situated at Ward No.1, Salebanjara Village, Gubbagurthi Revenue Village, Konijerla Mandal, Khammam District, SRO Wyra. bounded by : **EAST :** Grampanchayath Road, **WEST :** House of Jarpala Pichalu, **NORTH :** House of tejavath Veeranna, **SOUTH :** House of Tejavath Sevalal.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:07.07.2024

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, **KALLUR** Branch Rep. by its Branch Manager it is stated that **Smt. MADUGULA MARIYAMMA** W/o. ,Yaladri Aged : 43 Years, **OCC:** House wife, **R/o.** Chinnakorukondi Village, Kalluru Mandal, Khammam District is creating mortgage against her property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within **3** days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

RCC Building with a plinth area of 128 Sq.feet bearing H.no. 3-228, with Assessment No. 680 along with Electricity fittings in the house site to an extent of 242 Sq yards of 168.87 Sq.Meters, situated at Chinnakorukondi Village, Kalluru Mandal, Khammam District, SRO Kalluru bounded by : **EAST :** Grampanchayath Road, **WEST :** House of Madugula Satyam, **NORTH :** House of Nama Nagesh, **SOUTH :** Grampanchayath Road.

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:07.07.2024

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర వైద్యారోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ రాజేశం

ఖమ్మం సిటీ, జూలై 7: ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ రాజేశం అన్నారు. ఆదివారం జిల్లాకు వచ్చిన ఆయన ఐడీవోసీ (నూతన కలెక్టరేట్) సమావేశ మందిరంలో వైద్యాధికారులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో మలేరియా, డెంగీ, చికెన్‌గున్యా, అతిసార, టైఫాయిడ్ వంటి వ్యాధులు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, నివారణ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. దోమ పుట్టకుండా, కుట్టకుండా జిల్లా వ్యాప్తంగా డ్రై డే.. ఫ్రై డేను విధిగా నిర్వర్తించాలని, అదేక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైరిస్క్ గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రతి పాజిటివ్ కేసును పరిశీలించి తగు వైద్య సేవలు అందేలా కృషి చేయాలన్నారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వేను నిర్వహించి, గ్రామాల్లో ఆరోగ్య శిభిరాలను ఏర్పాటు చేసి తగిన పరీక్షలు, చికిత్సలు అందించాలన్నారు. వ్యాధులను అరికట్టేందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేసుకోవడంతోపాటు అమలు చేయాలని ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి లక్ష్మీనారాయణ, డీటీసీవో డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ.. నివారణ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేస్తే రోగాలు దరిచేరవన్నారు. జిల్లాలో టీబీ నియంత్రణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సైదులు, ప్రొగాం అధికారి డాక్టర్ ప్రమీల, వైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జెండాల ఆవిష్కరణ

వేంసూరు: జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కొణిజర్లలో..

ఎర్రుపాలెం: కేక్ కట్ చేస్తున్న నాయకులు

వేంసూరు, జూలై 7: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమం 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండలంలోని రామన్నపాలెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావు ఎమ్మార్పీఎస్ జెండాను ఆదివారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కృష్ణమాదిగ చేసిన సుదీర్ఘ పోరాటంలో మాదిగలంతా ఐక్యంగా ఉండి ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నరేశ్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కిన్నెర రత్నకుమార్, నాయకులు కలపాల యేసు, కనకపుడి రవి, మారాటి రాములు, కోట వెంకటేశ్వర్లు, కంచర్ల కొండలరావు, పరిమి వీరస్వామి, కంచర్ల సత్యనారాయణ, బాలు, గోపి, అశోక్, గోపాల్, యోహాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, జూలై 7: మండలంలోని అంజనాపురం, చిన్నమునగాల, పెద్దమునగాల, గోపవరం, గుబ్బగుర్తి, అనంతారం, దిద్దుపూడి, పల్లిపాడు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గొర్ల నాగయ్య, తేళ్లూరి యాదగిరి, కిన్నెర వెంకటేశ్వర్లు, కోట శ్రీనివాస్, బొడ్డుగొర్ల పెద్ద శ్రీను, పాపగంటి నాగభూషణం, తడికమళ్ల బసవయ్య, తడికమల్ల తిరుపతిరావు, గోరపుడి భిక్షం, గోరపూడి నాగేశ్వరరావు, చిన్నకృష్ణ, చాట్ల భాస్కర్, బోర ప్రసాద్, అచ్చయ్య, శ్రీను, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో...

ఎర్రుపాలెం, జూలై 7 : మండలంలోని బనిగండ్లపాడు, తక్కెళ్లపాడు, శఖునవీడు, పెగళ్లపాడు, ఎర్రుపాలెం, చొప్పకట్లపాలెం, భీమవరం గ్రామాల్లో ఆదివారం ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఎంఆర్‌పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కూరపాటి ప్రభాకర్, ఊటుకూరి రత్నాకర్, గట్టిగుండ కిషోర్, కోట లోకేశ్, మేకల రమేశ్, గద్దల శ్రీనివాసరావు, పల్లెకంటి సుదీర్, ఉప్పెల్లి జాను, నంద్రు దావీదు, నతానేలు, నానయ్య పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్‌లో..

ఖమ్మం రూరల్, జూలై 7: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం మండలంలోని వెంకటయపాలెం, పల్లెగూడెం, రెడ్డిపల్లి, జలగంనగర్, దానవాయిగూడెం, రామన్నపేట, ఏదులాపురం గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘం సీనియర్ నాయకుడు కందుల బాబు మాట్లాడారు. కార్యక్రమంలో మానుకొండ శ్రీను, మరికంటి శేఖర్, బోయిన కృష్ణ, చెరుకుపల్లి రాంబాబు, ఆరెంపుల ఆంబేద్కర్, అనీల్, చిన్న వెంకన్న, చెరుకుపల్లి భాస్కర్, ఏపూరి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ పర్యటన

అప్పారెడ్డి మృతదేహం వద్ద నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

తిరుమలయపాలెం, జూలై 7 : మండలంలో మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఆదివారం పర్యటించారు. రాజారంలో అనారోగ్యంతో మృతి చెందిన మద్ది చిన్న అప్పారెడ్డి మృతివార్త తెలుసుకున్న ఆయన రాజారంలో ఆయన స్వగృహానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్ఛాలు అందించి నివాళులర్పించారు. ఈసందర్భం గా మృతుడు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన తోపాటూ బీఆర్ఎస్ నాయకులు కొప్పుల ఉపేందర్‌రెడ్డి, రంగాపురం బాలకృష్ణగౌడ్, వేల్పుల మల్లయ్య, సామా వెంకటరెడ్డి, సామా శ్రీనివాస రెడ్డి, మందుల ఎల్లయ్య తదితరులున్నారు.

సొసైటీలో అందుబాటులో ఎరువులు

కారేపల్లి, జూలై 7: కారేపల్లి సొసైటీలో రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచినట్లు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంఘ కార్యదర్శి బొల్లు హనుమంతరావు తెలిపారు. ఆదివారం వారు కారేపల్లిలో విలేకరులతో మాట్లాడారు. సొసైటీలో డీఏపీ, 20.20.0.13, యూరియాను అందుబాటులో ఉంచామన్నారు. ఎరువులు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకుని సొసైటీకి రావాలని కోరారు. పాయింట్ ఆఫ్ సేల్ (పీవోఎస్) మిషన్ ద్వారానే ఎరువులు అమ్మకాలు సాగిస్తున్నామన్నారు. రైతు రుణమాఫీ ప్రక్రియ నడుస్తుందని, సంఘంలోని 3790 రైతులకు సంబంధించి రూ.19.26 కోట్లకు జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి పంపామని తెలిపారు. రైతులు రుణాలు రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని, రెన్యువల్ చేసుకుంటే రుణమాఫీ రాదనేది అపోహ మాత్రమే అన్నారు.

ప్రజా సమస్యలు స్వీకరించిన ఎంపీ రఘురాంరెడ్డి

నేలకొండపల్లిలో ఎంపీ రఘురాం రెడ్డికి వినతి పత్రాన్ని ఇస్తున్న స్వీపర్ల సంఘం బాధ్యులు

కూసుమంచి(నేలకొండపల్లి), జూలై 7 : నేలకొండపల్లి మండల కేంద్రం, అనాసాగరంలో ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఆదివారం పర్యటించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అనాసాగరంలో కర్రి నరసయ్య ఇంటి వద్ద పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. పలువురు ఎంపీని కలిశారు. నేలకొండపల్లిలో జిల్లా స్వీపర్ల సంఘం అధ్యక్షుడు ఎస్‌కే ఇమాంమ్ ఖాదర్ స్వీపర్ల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేశ్ రెడ్డి, నాయకులు శాఖమూరి రమేశ్, వెన్నెపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, చెరువు స్వర్ణ, చిలకల సీతారామకొడాలి, గోవిందరావు నాయకులు పాల్గొన్నారు.

చర్చిలో ఎంపీ ప్రత్యేక ప్రార్థనలు

ఖమ్మం రూరల్, జూలై 7: మండలంలోని కరుణగిరి చర్చీలో ఎంపీ రఘురామరెడ్డి ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఎంపీగా ఎన్నికైన తరువాత తొలిసారిగా కరుణగిరి ప్రాంతానికి వచ్చిన ఎంపీకి చర్చ్ పాస్టర్లు స్వాగతం పలికారు. ఎంపీ మాట్లాడుతూ.. తాను అందరివాడిని అని రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే తన లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వెంపటి రవి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం

ప్రమాణస్వీకారం చేస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైరాటౌన్, జూలై 7: లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఆదివారం వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో జరిగింది. అధ్యక్షుడిగా చింతలపూడి వెంకటేశ్వరరావు, సభ్యులను గాట్ అంబాసిడర్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవే ధ్యేయంగా వైరా లయన్స్‌క్లబ్ పని చేస్తూ సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ ఇమీడియట్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ సీహెచ్‌వీ శివప్రసాద్, గండ్ర సోమిరెడ్డి, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత, ప్రోగ్రాం చైర్మన్ లగడపాటి ప్రభాకర్ రావు, కోవైర్‌పర్సన్ డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, రీజియన్ చైర్మన్ దేవరశెట్టి పూర్ణచంద్రరావు, జోన్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

భాగ్యనగర్‌తండాలో బోనాల సంబురాలు

బోనాలతో ఊరేగింపుగా వస్తున్న మహిళలు

కారేపల్లి, జూలై 7: మండలంలోని భాగ్యనగర్‌తండాలో బోనాల పండుగ సంబురాలను గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. డప్పువాయిద్యాలు, డీజేలతో మహిళలు, యువతి యువకులు, గ్రామస్తులు ఆడుతూపాడుతూ లంబాడి సంస్కృతి, సాంప్రదాయాలతో జానపద గేయాలతో జరిపారు. గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో ఉండాలని, పాడి పంటలతో మంచి వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలలో దిగుబడి రావాలని గ్రామస్తులు తమ కులదైవంగా భావించి ముత్యాలమ్మతల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఊరిబయటకు వెళ్లి వనభోజనాలు చేశారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

పెనుబల్లి, జూలై 7: మండలంలోని అడవిమల్లెల ప్రాథమికోన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు మధు, సునీతలను ఆదివారం విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ గుంట్రు రమేశ్, మాజీ పాలకవర్గ సభ్యులు తేళ్ల ఆనందరావు, జొన్నల గడ్డ రామకృష్ణ, గ్రామస్తులు తాళ్లూరి శేఖర్‌రావు, కొల్లి ప్రసాద్, కొల్లి రాజా, గుండ్ర ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి నర్సింహారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ లక్ష్మీపతికి సన్మానం

లక్ష్మీపతిని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

పెనుబల్లి, జూలై 7: మండలంలోని వీఎం బంజర పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వీ లక్ష్మీపతి హెడ్‌కానిస్టేబుల్‌గా కొత్తగూడెం జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం ఎస్సై కే వెంకటేశ్, సిబ్బంది శాలువా కప్పి సత్కరించారు. ఎస్సై మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌లో పనిచేసినంత కాలం ప్రజల మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక

పోటీలకు ఎంపికైన విద్యార్థినులతో పీడీ శ్రీదేవి

సత్తుపల్లి టౌన్, జూలై 7: ఈ నెల 11న మహబూబాబాద్‌లో జరుగబోయే రాష్ట్రస్థాయి బాలికల సబ్‌జూనియర్ ఫుట్‌బాల్ పోటీలకు ఖమ్మం జిల్లా జట్టుకు సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారని హెచ్ఎం ఎన్ నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను హెచ్ఎం నాగేశ్వరరావు, పీడీ సీహెచ్ శ్రీదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రశాంతంగా సివిల్స్ స్క్రీనింగ్ టెస్ట్

పరీక్షను పరిశీలిస్తున్న స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీలత

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 7: బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్ ఉచిత శిక్షణ పొందేందుకు అవసరమైన స్క్రీనింగ్ టెస్ట్‌ను ఆదివారం శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. మధ్యాహ్నం 12 నుంచి 2గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష జరిగింది. ఆన్‌లైన్‌లో 134 మంది దరఖాస్తు చేసుకోగా పరీక్షకు 85మంది అభ్యర్థులు హాజరయ్యా రు. పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు 9నెలల పాటు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందజేయనున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ శ్రీలత తెలిపారు.

నేటి నుంచి గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌లు...

బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు గ్రూప్-2 గ్రాండ్ టెస్ట్‌లు నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ జీ శ్రీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రాండ్ టెస్ట్ పరీక్షలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయని అభ్యర్థులు గ్రూప్-2 దరఖాస్తు, ఒరిజనల్ ఐడీ గ్రూప్‌తో సోమవారం బీసీ స్టడీ సర్కిల్‌లో సంప్రదిస్తే పరీక్ష రాసేందుకు అవకాశం ఇస్తామని పేర్కొన్నారు.

రెండోరోజు కౌన్సిలింగ్‌కు 796 మంది హాజరు

కోఆర్డినేటర్ సుబ్రహ్మణ్యం

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 7: ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి నగరంలోని ఎస్ఆర్‌అండ్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఎప్‌సెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌లో ఆదివారం 796 మంది విద్యార్థులు హాజరైనట్లు కోఆర్డినేటర్ డాక్టర్ ఎం సుబ్రమణ్యం తెలిపారు. సర్టిఫికెట్ల ధ్రువీకరణకు 800 మంది స్లాట్స్ బుక్ చేసుకోగా నలుగురు గైర్హాజరయ్యారు. సర్టిఫికెట్ల పరిశీలనలో నలుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కూడిన బృందాలు పాల్గొంటున్నాయి. సర్టిఫికెట్ల పరిశీలన అనంతరం విద్యార్థులకు చెక్ లిస్ట్‌తో కూడిన పత్రాన్ని అందజేస్తున్నారు. స్లాట్ బుకింగ్‌లో కౌన్సిలింగ్‌కి ఏ సమయంలో రావాలో స్పష్టంగా పేర్కొన్నప్పటికీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయమే కేంద్రానికి చేరుకుంటున్నారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు కౌన్సిలింగ్ కేంద్రంలో వివరాలు సేకరిస్తున్నారు.

వివాహిత ఆత్మహత్య

ఖమ్మం రూరల్, జూలై 7: మండలంలోని మద్దులపల్లి గ్రామంలో ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. రూరల్ ఎస్సై రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. షేక్ జునేరియా బేగం (21)కు ఆదే గ్రామానికి చెందిన షేక్ నజీర్‌తో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వివాహం అనంతరం కొంత కాలం వారు సంతోషంగా ఉన్నారు. కొద్ది రోజుల తరువాత నజీర్ ఇతర అమ్మాయలతో సన్నిహితంగా ఉంటూ జునేరియా బేగంను వేధించడం ప్రారంభించాడు. ఈ తన ఆత్త షేక్ బేగంకు, ఆడబిడ్డలైన పర్వీన్, హసీనాకు చెప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఆమె భర్త నజీర్‌కు సపోర్టు చేస్తూ మానసికంగా, శారీరకంగా వేధించడం ప్రారంభించారు. ఈ వేధింపులు తట్టుకోలేక పుట్టింటికి వెళ్లి నెలరోజుల పాటు అక్కడే ఉంది. తిరిగి ఈ నెల 4వ తేదీన భర్త వద్దకు వచ్చింది. వచ్చిన తరువాత భర్త,. ఆడబిడ్డల వేధింపులు ఎక్కువయ్యాయి. వేధింపులు తాళలేక ఆదివారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుంది. ఇంటికి వచ్చిన భర్త తలుపులు వేసి ఉండటాన్ని చూసి ఇంటి ప్రక్కల వాళ్ల సహాయంతో తలుపులు పగులగొట్టారు. వెంటనే ఖమ్మం ప్రైవేట్